


రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# డబుల్ ఆశలు గల్లంతు



డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

**రెండు పడకల ఇళ్ల జాబితాలో గందరగోళం -బిఆర్ఎస్ హయాంలోనే లబ్ధిదారుల ఎంపిక - ఇళ్ల నిర్మాణం పూర్తి అయినా అందజేయడంలో జాప్యం - తాజాగా కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన - లబ్ధిదారుల పాత జాబితాలో భారీ మార్పులు - అనర్హులనే తొలగించామంటున్న అధికారపక్ష నేతలు - కాంగ్రెస్ మద్దతుదారులకు కట్టబెట్టారన్న ఆరోపణలు**

**షాద్‌నగర్, మార్చి 17, ప్రభాతవార్త :** ఇల్లు అనేది ప్రతి మనిషికి ఒక జీవితకాలపు కల.. నిరుపేదకు ఆ కల తీరాలంటే ప్రభుత్వం ముందుకు రావాలి.. వారి కలలు సహకారం చేయాలి.. అలా గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించింది.. లబ్ధిదారులను ఎంపిక చేసింది.. ఇళ్లు మంజూరయ్యాయని అందరూ ఎగిరి గంతేశారు.. అంబరాన్ని అంటిన ఆనందంతో సంబరాలు చేసుకున్నారు.. కట్ చేస్తే.. ఆ ప్రభుత్వం పంపిణీని అర్ధంతరంగా వదిలేసింది.. కొత్త ప్రభుత్వం పంచేందుకు ముందుకు వచ్చింది.. ఇక్కడే అసలు కథ మొదలైంది.. గత ప్రభుత్వం మంజూరు చేసిన లబ్ధిదారుల్లో చాలా పేర్లు గల్లంతయ్యాయి.. కొత్త లబ్ధిదారుల పేర్లు తెరమీదకు వచ్చాయి.. పొరపాటు ఎక్కడ జరిగింది? గత ప్రభుత్వం అనర్హులను ఎంపిక చేసిందా? లేక ప్రస్తుత ప్రభుత్వం అసలు వాళ్లను పక్కనపెట్టి పైరవీకారులను భుజానికి ఎత్తుకుందా? ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి సంబంధించి ఎదురవుతున్న అనుమానాలు ఇవి.. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో నిరుపేదలకు రెండు పడకల ఇళ్లు ఇవ్వాలని సంకల్పించింది. ఇందులో భాగంగా షాద్ నగర్ పట్టణానికి 1700 పైచిలుకు గృహాలు మంజూరయ్యాయి. పట్టణంలోని ప్రశాంత్ కాలనీ, పట్టణ శివారులోని సోలిపూర్, మండల పరిధిలోని దూసకల్, నందిగామ మండల కేంద్రాలలో ఈ ఇళ్లను నిర్మించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయానికి వీటి నిర్మాణం పూర్తి అయినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులను ఎంపిక చేసి కూడా ఇళ్లను అప్పగించలేదు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు ఇక్కడికి వచ్చిన అప్పటి మంత్రి కేటిఆర్ ఏదో కొంతమందికి పట్టాలు అందించి చేతులు దులుపుకున్నారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ ఓడిపోగా.. నియోజకవర్గంలోనూ ఆ పార్టీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పరాజయం పాలయ్యారు. దీతో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల వ్యవహారం అటకెక్కింది. ఆ తర్వాత ఒత్తిడి పెరగడంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవ చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలో నివాసం ఉండే వారికి అవసరమైన సదుపాయాల కల్పన కోసం రూ. 8 కోట్లు మంజూరు చేసి అంతర్గత కాలువ నిర్మాణం, తాగునీటి వ్యవస్థ ఏర్పాటు, సిసి రోడ్ల ఏర్పాటు, దెబ్బతిన్న ఇండ్లకు మరమ్మతులు వంటివి చేపట్టి అంతా సిద్ధం చేయించారు. ఇక్కడే అసలు కథ మొదలైంది.. గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారులకే ఇళ్లు కేటాయించడం జరుగుతుందని గతంలో చెప్పారు. కానీ తీరా ఇళ్లు చేతికి వచ్చే సమయానికి లబ్ధిదారుల పేర్లు మారిపోయాయి. చాలామంది లబ్ధిదారులను పక్కన పెట్టి కొత్తవారిని ఎంపిక చేశారు. అయితే కొందరు అనర్హులు ఉన్నారన్న వాదన ఉంది.

కానీ చాలామంది అర్హులకు కూడా ఇళ్లు దూరమయ్యాయన్న ఆవేదన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ఆయా వార్డుల్లో ఉండే కీలకమైన నాయకులు తమకు ఇష్టం లేని వారివి, తమకు ఓటు వేయని వారివి కొందరి పేర్లను తొలగించి తమకు అనుకూలమైన పేర్లను జాబితాలో జోడించారన్న ఆరోపణలు వస్తున్నాయి. దీంతో ఆఖరి నిమిషంలో వస్తుందనుకున్న ఇల్లు రాకపోవడంతో ఆశావహులు లబోదిబోమంటున్నారు. అసలు ఇక్కడ ఎవరిని తప్పు పట్టాలి.. గత ప్రభుత్వం ఇళ్లు పూర్తి చేసి కూడా ఇవ్వకుండా దాటేయడం పెద్ద తప్పు.. లబ్ధిదారులను ఎంపిక చేశాక వారికి ఇవ్వకపోవడం తోనే ఇలా జరిగిందని వాపోతున్నారు. ఎమ్మెల్యే శంకర్ నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## కార్పొరేషన్ భవనానికి రూ.98కోట్లు

### మేడ్చల్ డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

**మేడ్చల్‌జిల్లా ప్రతినిధి, మార్చి 17, ప్రభాతవార్త:** మల్కాజ్‌గిరి నగర మున్సిపల్ కార్పోరేషన్‌కు నూతన భవనాన్ని నిర్మించటానికి రాష్ట్ర ప్రభుత్వం 98కోట్ల రూపాయలు మంజూరు చేయటంతో ఉప్పల్ భగయత్‌లోని భూమిని మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎంపి మధుయాశ్కి, ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డిలు పరిశీలించారు. మంగళవారం వారు సందర్శించి ప్రభుత్వం సుమారు 10ఎకరాల భూమిని కేటాయించటంతో ఆ స్థలాన్ని వారు సందర్శించి పరిశీలించారు. నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని ప్రభుత్వం దీనికి సంబంధించి చర్యలు తీసుకుంటున్నట్లు మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ తెలిపారు. వారితో పాటు పలువురు నాయకులు కూడ పాల్గొన్నారు.

# వామ్మో.. నిమ్మ పిండేస్తోంది



### సామాన్యుడికి మంట పుట్టిస్తున్న ధరలు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లాప్రతినిధి :** మండుతున్న ఎండల్లో కాసింత నిమ్మరసం తాగి సేద తీరాలనుకోవడమూ ఖరీదైన వ్యవహారంగా మారింది. నిమ్మకాయలకు తీవ్ర కొరత ఏర్పడటమే ఇందుకు కారణం. గతేడాది కన్నా పంట దిగుబడి సగానికి పైగా తగ్గిపోగా.. ధర మూడు రెట్లు పెరిగింది. ప్రస్తుతం హోల్‌సేల్ మార్కెట్లో బస్తా రూ. 2500 వరకు పలుకుతోంది. చిల్లర మార్కెట్‌లలో డజన్ నిమ్మకాయలు రూ. 100 నుంచి రూ.150 వరకూ అమ్ముతున్నారు.

గత అక్టోబరు నుంచి జనవరి వరకూ కురిసిన అధిక వర్షాలతో పంట దెబ్బతినడంతో పాటు తెగుళ్లు, అధిక తేమతో పూత, కాత సరిగా రాలేదు. తామర పురుగు, ఇతర తెగుళ్లతో నిమ్మ చెట్లు ఎక్కువగా దెబ్బతిన్నాయని ఉద్యానవన శాఖ అధికారులు చెబుతున్నారు.

**దళారులే ధర నిర్ణయం**

పంట దిగుబడులు ఆశాజనకంగా లేక ఇతర ప్రాంతాల నుంచి రవాణా అవుతున్నాయి. దానివల్ల మార్కెట్లో దళారులు అమాంతంగా ధరలు పెంచేశారు. ప్రస్తుతం నిమ్మ రైతులు మార్కెట్లో ఒక్కరు కూడా కనిపించడం లేదు. దళారులే ధరలు నిర్ణయించి వినియోగదారులకు భారం మోపుతున్నారు. వికారాబాద్ జిల్లా మార్కెట్లను పరిశీలించినట్లయితే విడిగా నిమ్మకాయ ధర రూ.10 పలుకుతోంది. వారం రోజుల క్రితం వరకు 20 రూపాయలకు మూడేసి నిమ్మకాయలు విక్రయించారు. ఇప్పుడు ఐదు నిమ్మకాయలను 50 రూపాయలు నిర్ణయించారు.

**మార్కెట్లను శాసిస్తున్న దళారులు**

మార్కెట్లను శాసిస్తున్న దళారులకు ఎక్కడా ఎకరా పంట పొలం లేదు, నారు వేయలేదు, నీరు పెట్టలేకున్నా ధరలు మాత్రం అమాంతంగా పెంచేశారని వినియోగదారులు మండిపడుతున్నారు.

వర్ష, శీతాకాలాల్లో 10 నిమ్మకాయల ధర రూ.10 మాత్రమే ఉండగా ఇప్పుడు పదింతలు రెట్టింపు కావడం గమనార్హం. ప్రస్తుతం మార్కెట్లో బత్తాయి, నారింజ పండ్ల కంటే నిమ్మ ధరలే అధికంగా ఉన్నాయి.

**ప్రతికూల వాతావరణం**

నిమ్మతోటల్లో దిగుబడులు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. వేసవి ఆరంభం

> పూత రాలిపోవడంతో కాపుపై ప్రభావం
>
> సగానికి సగం పడిపోయిన దిగుబడులు
>
> ఐదు నెలల్లో పది రెట్లు పెరిగిన ధరలు
>
> కాయ రూ.10 చొప్పున విక్రయం
>
> మే నాటికి మరింత ప్రియం అయ్యే అవకాశం
>
> రాస్నంలో నిరాశాజనకంగా పంట
>
> జిల్లాకు హైదరాబాద్ నుంచి రవాణా

నుంచి పూత రాలిపోవడం వల్ల కాతపై ప్రభావం చూపెడుతోంది. సకాలంలో నీటి యాజమాన్య పద్ధతులను అనుసరించకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారు. ప్రతి 10 రోజులకు ఒకసారి నీటి తడి తప్పనిసరిగా పెట్టాలి. సాంప్రదాయ ఎరువుల వాడకం, అవసరమైనపుడు మాత్రమే చెట్టు తల భాగాన రసాయనాలు వాడాలని ఉద్యానవనశాఖ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వానాకాలం, శీతాకాలంలో వాతావరణ పరిస్థితులు నిమ్మ పంటకు అనుకూలంగా ఉంటాయి. దానివల్ల అధిక దిగుబడులు సాధ్యమవుతాయి. వేసవి మినహాయిస్తే మిగిలిన రెండు సీజన్లలో రూపాయి ఒకటి చొప్పున నిమ్మకాయల్ని విక్రయిస్తుంటారు. పంటకు అనుకూలమైన వాతావరణంలో అధిక దిగుబడులు సాధ్యమవుతాయి. అలాంటి తరుణంలో దళారులు రైతుల వద్ద నిమ్మ కొనుగోలు చేయకుండా దాటవేస్తారు. ఫలితంగా రైతులే మార్కెట్లో అమ్ముకుంటారు. తక్కువ ధరలకే సరకు విక్రయించి ఇంటికి వెళ్లిపోతుంటారు.

**కాలం కలిసొస్తే భలే లాభం**

వేసవిలో మంచి దిగుబడులు సాధిస్తే ఎకరాకు రూ.3 లక్షల వరకు రాబడి సమకూరుతుంది. కానీ చాలామంది రైతులు నిమ్మ సాగు పట్ల ఆసక్తి చూపించడం లేదు. ఒకసారి పంట నాటుకుంటే ఐదేళ్ల తర్వాత దిగుబడులు మొదలవుతాయి. 25 ఏళ్ల పాటు ఒకే పంటను కాపాడుకుంటూ దిగుబడులు రాబట్టవచ్చు. కానీ సరైన మెళకువలు పాటించాల్సి ఉంటుందని యాలాల మండలం రాస్నం నిమ్మరైతు మక్త బాలప్ప చెప్పారు. ఎకరా వ్యవసాయ భూమిలో 110 నిమ్మ చెట్లు నాటుకోవాల్సి ఉంటుంది. సరఫరా చేసే సంస్థల ద్వారా ఒక్కో మొక్క ధర రూ.120 చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు బాలప్ప తెలిపారు. అడుగున్న లోతు గోతులు తవ్వడమే కాకుండా ప్రతి మొక్క మధ్య ఏడు మీటర్ల ఎడం ఉండేలా చూసుకోవాలి. ఐదేండ్ల పాటు మొక్క ఎదుగుదల పట్ల శ్రద్ధ వహించాలి. అయితే, చాలా మంది రైతులు ఆశించిన ఫలితాలు రానందున నిమ్మ పంటకు దూరమవుతున్నారు. వికారాబాద్ జిల్లాలోనే అత్యధికంగా రాస్నం గ్రామంలో 40 ఎకరాలలో 10 మంది రైతులు నిమ్మ సాగు చేసేవారు. ఇప్పుడు 10 ఎకరాలకు మించి పండించడం లేదు. జిల్లాలో ఇంకా పలు మండలాల్లో తోటలు పెంచుతున్నా రాస్నం నిమ్మకే భలే గిరాకీ ఉండేదని గుర్తు చేస్తున్నారు. కొంత కాలంగా పంట దిగుబడులు సన్నగిల్లడం వల్ల హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ క్షేత్రాల నుంచి జిల్లాకు రవాణా అవుతున్నాయి.



కొనేవారు లేక నిల్వ ఉండిపోతున్న నిమ్మకాయలు ఎండి పోకుండా ఓ వ్యాపారి పాట్లు..

## కొడంగల్ నివాసాయ.. శ్రీనివాసాయ మంగళం

**వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు**

**హంసవాహనం, చినశేషవాహనంపై భక్తులకు దర్శనం**



**కొడంగల్, మార్చి17, ప్రభాతవార్త :** రెండవ తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు భక్తుల గోవింద నామస్మరణల మధ్య అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుసంధానంగా కొనసాగుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయంలో తిరుపతి తరహాలో తొమ్మిద రోజుల పాటు బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం అర్చక బృందం అధ్వర్యంలో మంగళవారం బాలాలయంలో వేకువజామున సుప్రభాత సేవతో మొదలుకొని స్వామివారికి విశేష అలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి శ్రీదేవి, భూదేవిల సతీసమేతంగా అభిషేక పూజలు నిర్వహించారు. ఉదయం వేళల్లో ప్రత్యేకంగా అలంకరించిన చిన్నశేష వాహనంపై బాలాజీమాడ వీధుల్లో స్వామివారు ఊరేగుతు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అలాగే రాత్రి వేళల్లో హంస వాహనంపై స్వామివారిని జాతర స్థలం వరకు ఊరేగించారు. ఈ సందర్భంగా రాత్రి వేళల్లో వరాహస్వామి ఆలయం సమీపంలో నిర్వహించిన ఉయ్యాల సేవకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నెల్లూరుకు చెందిన నాదస్వర బృందం నిర్వహించిన గానకచేరి భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఆకర్శణగా నిలుస్తున్న బాలాజీ పాడుతా తీయగా కార్యక్రమంలో ప్రతిరోజు కొడంగల్ పరిసర గ్రామాలతో పాటు తాండూర్‌కు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకుంటున్నాయి. కార్యక్రమంలో చిన్నారుల భక్తిగీతాలు, నృత్యాలు అబ్బుర పరుస్తున్నాయి. అంగరంగ వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలకు తరలివస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ధర్మకర్తలు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతు గోవింద నామస్మరణలతో మారుమ్రోగుతుంది. బ్రహ్మోత్సవాల్లో ఆలయ ధర్మకర్తలు,పట్టణవాసులు పాల్గొన్నారు.



## పరిశ్రమల్లో ఊహించని ప్రమాదం జరిగితే.. ప్రతిస్పందించండిలా..



ఎన్‌డిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 17, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఎన్‌డిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ కార్యక్రమం జరిగింది. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఎన్‌డిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ కార్యక్రమం, ప్రదర్శన నిర్వహించారు. కర్మాగారాలలో, పరిశ్రమలలో ఆకస్మాత్తుగా జరిగే కెమికల్ బ్లాస్ట్, లీకేజీలు, ఏవైనా ప్రదేశాలలో బాంబ్ బ్లాస్టులు వంటి ప్రమాదాలు జరిగినపుడు ఆ ప్రాంతాలలో గాయపడిన వారిని కాపాడి, సహజ పరిస్థితి నెలకొల్పేలా జాతీయ విపత్తు ప్రతిస్పందన ధళం (నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) వారి ఆధ్వర్యంలో మాక్ డ్రిల్‌ను (ప్రదర్శన) నిర్వహించారు. కెమికల్ బ్లాస్ట్ అయినపుడు విడుదల అయ్యే వాయు కాలుష్య సాంద్రతను బట్టి అత్యవసరమైన, అవసరమైన మేరకు పరిస్థితులకు అనుగుణంగా సహజమైన వాతావరణాన్ని నెలకొల్పటానికి తీసుకునే చర్యల గురించి మాక్ డ్రిల్‌లో ప్రత్య క్షంగా చూపిస్తూ ఎన్‌డిఆర్ఎఫ్ గౌతంకుమార్ వివరించారు.

ప్రమాదంలో గాయపడిన వారిని ఏ విధంగా అత్యవసర చికిత్సలు అందించటానికి ఏర్పాట్ల గురించి వివరించారు. ప్రమాదాలు జరిగిన చోట సిబ్బంది ఎక్కువ సమయం విధులు నిర్వహించవలసి ఉంటుందన్నారు. వారి ఆరోగ్య భద్రత రీత్యా ప్రత్యేక కిట్స్, మాస్కు, డ్రెస్, గ్లౌజులు ధరించి అవసరమైన మేరకు బాధితులకు అందించి వారిని కాపాడటమే కాకుండ తమను తాము కాపాడుకునే విధానాన్ని ప్రత్యక్షంగా చూపిస్తూ వివరించారు. తీసుకోవలసిన చర్యలు, జాగ్రత్తలపై వారు అవగాహన కల్పించారు. మాక్ ఎక్సరసైజ్ దశలవారీగ వివరాలను, ఉపయోగించిన క్లోరిన్ అనే రసాయనం గురించి వివరించారు. ఎన్‌డిఆర్ఎఫ్, అగ్ని మాపక, కర్మాగారాలు, వైద్య విభాగాల సమన్వయంతో ఈ మాక్‌డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అడిషనల్ డిసిపిలు వెంకట్‌రెడ్డి, హనుమంతరావు, డిఆర్ఓ చంద్రావతి, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, పోలీస్‌సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రూ.1650 కోట్ల విలువైన భూమికి హైడ్రా విముక్తి

**హైదరాబాద్, మార్చి 17,ప్రభాతవార్త:** నగరంలో వేర్వేరు ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రజా వసరాలకు ఉద్దేశించిన 11 ఎకరాల భూమిని హైడ్రా కాపాడింది. మార్కెట్లో వీటి విలువ రూ. 1650 కోట్లు ఉంటుందని అంచనా. ఇందులో 2 ఎకరాలు పార్కు కోసం కేటాయించినది కాగా..5 ఎకరాలు స్మశాన వాటికతో పాటు 4 ఎకరాల డంప్ యార్డుకు చెందినది ఉంది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ విల జ్లోని సెంట్రల్ పార్కు కాలనీలో పార్కు కోసం 2 ఎకరాలు కేటాయించారు. సర్వే నంబరు 110/1 లో 148 ప్లాట్లతో 16 ఎకరాల మేర సెంట్రల్ పార్కు కాలనీ ఫేజ్1 పేరుతో 1998లో లే ఔట్ వేశారు. ఇందులో 2 ఎకరాలను పార్కు కోసం కేటాయించగా.. మున్సిపల్ అధికారులు పార్కు స్థలంగా హద్దులు నిర్ధారించి ప్రహరీ కూడా నిర్మించారు. ఇలా పార్కు కోసం కేటాయించిన భూమి తమదంటూ కొంతమంది ఆక్రమణలకు పాల్పడడం.. కాలనీవాళ్లు అడ్డుకుంటే వారిని బెదిరించడం వంటి ఘటనలు పలుమార్లు జరిగాయి. హైడ్రా ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ, జీహెచ్ ఎంసీ అధికారులతో కలసి హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించింది. 2 ఎకరాల పార్కు స్థలంగా నిర్ధారించింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు మంగళవా రం ఉదయం పార్కులో తాత్కాలికంగా వేసిన షెడ్డులను తొలగించింది. 2 ఎకరాల పార్కు స్థలం చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. పార్కు స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. ప్రగతినగర్లో 9 ఎకరాల ప్రభుత్వ భూమికి హైడ్రా రక్ష. ప్రగతినగర్‌లోని అంబీర్ చెరువుకు ఆనుకుని ఉన్న5 ఎకరాల స్మశానవాటికతో పాటు ఆపక్కనే ఉన్న 4ఎకరాల డంపింగ్ యార్డు ఆక్రమణలకు గురౌతున్నాయనే ఫిర్యాదు ల నేపథ్యంలో హైడ్రా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టింది. రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో విచారించింది.



## ఆశావర్కర్ల ఆందోళన ఉద్రిక్తం

**ఉద్రిక్తతకు దారితీసిన నిరసన దీక్ష- కలెక్టరేట్‌లోకి చొరబడి నిరసనలు**

**అడ్డగించిన పోలీసులతో వాగ్వాదం, తోపులాట- ఆందోళనకారుల అరెస్ట్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 17, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశావర్కర్లు, సిఐటియు, యూనియన్ నాయకులు మంగళవారం రెండవ రోజు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ముట్టడికి ఆశావర్కర్లు దిగటంతో పోలీసులకు, ఆశావర్కర్ల మధ్య వాగ్వివాదం, తోపులాట జరిగింది. ఆశావర్కర్లు, సిఐటియు నాయకులు కలెక్టరేట్‌ను ముట్టడికి దిగటంతో ఆశావర్కర్లను, నాయకులు పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ వారు మెయిన్‌గేట్ నుంచి లోపలి కలెక్టరేట్ లోపలి ప్రాంగణంలోకి వెళ్లె ప్రయత్నం చేయటంతో పోలీసులు లోపల అడ్డుకున్నారు. దీంతో ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఆశావర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ లోపలి కలెక్టరేట్‌లోపలికి వెళ్లె ప్రయత్నం చేయటంతో పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు, ఆశావర్కర్లకు, యూనియన్ వారి మధ్య తోపులాట, వాగ్వివాదం జరిగి ఉద్రిక్తత పరిస్థితి చోటు చేసుకుంది. ఆశావర్కర్లు చేపట్టిన 48గంటల నిరసన దీక్షా కార్యక్రమం రెండవ రోజు ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసులు భారీ ఎత్తున బందోబస్తును ఏర్పాటు చేశారు. కొందరి సిఐటియు నాయకులను, ఆశావర్కర్లను పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ వాహనాల్లో బొల్లారం, జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లకు తరలించటంతో అరెస్టులు అయినట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్ర అశోక్ తెలిపారు. కొందరిని పోలీస్‌స్టేషన్లకు తరలించినప్పటికీ, మిగతా కొందరు మెయిన్ గేట్ బయట నిరసన దీక్షను కొనసాగించగా, మరి కొందరు ఆశావర్కర్లు కలెక్టరేట్ లోపలి ప్రాంగణంలో బైఠాయించి నిరసనలు తెలిపారు.

**అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు : రాజ్యలక్ష్మి**

కాంగ్రెస్ ప్రభుత్వం అదికారం చేపట్టి రెండు ఏళ్లు దాటినా ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించకపోవటం, పట్టించుకోకపోవటం దారుణమని తెలంగాణ ఆశావర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి విమర్శించారు. మంగళవారం రెండవ రోజు ఆశావర్కర్ల నిరసన దీక్షను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఆశావర్కర్ల సమస్యలపై ప్రభుత్వం ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు. గత 20ఏళ్ల నుంచి ఆశావర్కర్లుగా జిల్లాలో పనిచేస్తున్న వారు ఉన్నారని, ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం 18వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వాటితో పాటు ఇన్సురెన్స్, ఇఎస్ఐ, పిఎఫ్, వంటి ఖర్చులకు 50వేల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా సిఐటియు కార్యదర్శి ఎర్ర అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆశావర్కర్లు ఎన్నో ఆశలను పెట్టుకున్నారని, కాని వారి శ్రమను గుర్తించక శ్రమను దోచుకుంటుందని ఆయన ఆరోపించారు. ఆశలకు ఉద్యోగ భధ్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండవ రోజు కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు సమస్యలు విన్నవిస్తాం అంటే పోలీసులు అడ్డకోవటం, అక్రమంగా అరెస్ట్ చేసి బొల్లారం, జవహర్‌నగర్ పిఎస్‌లకు తరలించారని, అక్రమ అరెస్టలను ఖండిస్తున్నట్లు తెలిపారు. అరెస్టలతో ఉద్యమాన్ని ఆపలేరని, ఎర్రజెండా సిఐటియు అండగా ఉంటుందని అశోక్ స్పష్టం చేశారు.

**పరిష్కారానికి కృషి చేస్తాం : అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

జిల్లాలోని ఆశావర్కర్ల సమస్యలను తప్పకుండా పరిశీలించి పరిష్కారం అందిస్తామని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలో పరిష్కరించే సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరిస్తామన్నారు. జిల్లాలో పరిష్కారం కాని సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుని పోయి ప్రత్యేక చొరవతో పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తామన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమాగౌరితో సమస్యలపై చర్చించి నియమ నిబంధనలకు అనుగుణంగా పరిష్కరిస్తామని తెలిపారు.

# ఆక్రమణలపై రాజీ లేదు: డిఈఈ సమ్మయ్య



ఆక్రమణలకు గురైన నాలాను పరిశీలిస్తున్న అధికారులు

**మాడ్గుల, మార్చి 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొత్తచెరువు అలుగు, నాలా అన్యాక్రాంతం అవుతున్న ఘటన స్థానికంగా ఆందోళనకు గురిచేస్తోంది. చెరువు నీటి ప్రవాహానికి ప్రధాన ఆధారమైన నాలా క్రమంగా ఆక్రమణలకు గురవుతుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై పలుమార్లు రెవెన్యూ, తహసిల్దార్, ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫిర్యాదులు అందజేసినప్పటికీ సమస్య పరిష్కారం ఆలస్యం కావడంతో గ్రామస్తులు మరింతగా ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఇరిగేషన్ శాఖ అధికారులు సంఘటన స్థలాన్ని మూడవసారి సందర్శించి చెరువు అలుగు, నాలా పరిస్థితిని సమగ్రంగా పరిశీలించారు.

నాలా మార్గంలో చోటుచేసుకున్న ఆక్రమణలు, నీటి ప్రవాహానికి ఏర్పడిన అడ్డంకులను గుర్తించి సంబంధిత వివరాలను సేకరించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్రమంగా నాలాను ఆక్రమించిన జంగారెడ్డిని అధికారుల ముందు హాజరుకావాలని ఆదేశించారు. మూడు రోజుల గడువు ఇచ్చి సంబంధిత భూమి, హక్కుల పత్రాలను సమర్పించాలని సూచించారు. గడువు లోపు సరైన ఆధారాలు చూపించలేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వెనుకంజ ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చెందిన చెరువులు నాలాలు వంటి ప్రజా వనరులను వ్యక్తిగత స్వార్థం కోసం ఆక్రమించడం కఠినంగా శిక్షార్హమని హెచ్చరించారు. డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సమ్మయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, తమ శాఖ వద్ద ఉన్న డిజైన్ నమూనా ప్రకారం నాలాను పూర్తిస్థాయిలో పునరుద్ధరించేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. ఒక వారం రోజుల్లోనే పనులు ప్రారంభించి నాలాను పూర్వస్థితికి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. చెరువుల నీటి ప్రవాహం సక్రమంగా ఉండడం ద్వారా వ్యవసాయానికి మేలు జరుగుతుందని, రైతులకు నీటి సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు ఉపయోగపడే చెరువులు, నాలాలు, కాలువలను ఎట్టి పరిస్థితుల్లోనూ కబ్జా చేయనివ్వమని అన్నారు. ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. అధికారులు, ప్రజలు కలిసి పనిచేస్తేనే ఇలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. గ్రామస్తులు ఈ చర్యపై హర్షం వ్యక్తం చేస్తూ, చాలా కాలంగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం దొరకబోతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. త్వరితగతిన నాలా పునరుద్ధరణ పనులు పూర్తి చేసి చెరువు నీటి ప్రవాహాన్ని సాధారణ స్థితికి తీసుకురావాలని అధికారులను కోరారు. భవిష్యత్తులో ఇటువంటి ఆక్రమణలు జరగకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉడుతల చంద్రయ్య, మల్లయ్య, యాదయ్య, చంద్రయ్య, శ్రీకాంత్, రాములు, వెంకటేష్, నరసింహ, శ్రీశైలం, పాపయ్య, తోట జంగయ్య, వరికుప్పల లింగం, గోవింద్, శ్రీధర్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



కడ్తాల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న డిసిపి నారాయణరెడ్డి

## వివాదాలకు తావివ్వకుండా డ్యూటీ చేయండి

**కడ్తాల్, మార్చి 17, ప్రభతవార్త :** కడ్తాల్ పోలీస్ స్టేషన్‌ను మహేశ్వరం జోన్ డీసీపీ కె. నారాయణ రెడ్డి ఐపీఎస్ మంగళవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడారు. లాకప్‌ను, స్టేషన్ రికార్డులను పరిశీలించారు. కేసుల నమోదు మొదలైన వాటి గురించి ఆరా తీశారు. అంతేకాకుండా అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున, ఎలాంటి పక్షపాతం లేకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. ఎఫ్ఐఆర్‌ల ఉచిత నమోదును నిర్ధారించడం, సంఘటనా స్థలంలోనే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం మొదలైన విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ముందస్తు సమాచారం లేకుండా ఎవరినీ లాకప్‌లో ఉంచరాదని ఆదేశించారు. శాంతిభద్రతలను కాపాడటానికి అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట మహేశ్వరం డివిజన్ ఏసీపీ ఎస్. జానకి రెడ్డి, సీఐ గంగాధర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఎస్సి కార్పొరేషన్ రుణాలతో రైతులకు మేలు

**కుల్కచర్ల, మార్చి 17, ప్రభాతవార్త:** ఎస్సి కార్పొరేషన్ రుణాలతో రైతులకు మేలు జరుగుతుందని మార్కెట్ కమిటి ఛైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, సర్పంచ్ చంద్రభూపాల్ రావు అన్నారు. మండల ముజాహిద్‌పూర్ గ్రామంలో ఎస్సి కార్పొరేషన్ ద్వారా మంజురైన నిధులతో ఎమ్మెల్య రామ్మోహన్ రెడ్డి కృషితో నిరుపేద కుటుంబానికి చెందిన గుండ చెన్నమ్మ మరియు కిష్టయ్యకు పొలంలో బోరు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కృష్ణయ్య, నీటి వనరుస శాఖ అధికారి భాగ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కుంగ్‌ఫులో సత్తా చాటిన మాగ్నెట్ పాఠశాల విద్యార్థులు

**షాద్‌నగర్ రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ కుంగ్‌ఫు పోటీలలో మ్యాగ్నెట్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. న్యూపవర్ కుంగ్ఫు అకాడమి మాస్టర్ అహ్మద్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న రాహుల్, విశ్వదీప్‌సాగర్ తదితర విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అందరినీ ఆకట్టుకున్నారు. ముఖ్యంగా ఫైట్ విభాగంలో రాహుల్ ప్రథమ స్థానంలో నిలిచి ట్రోఫిని కైవసం చేసుకోవడం విన్యాసాలతో అందరినీ ఆకట్టుకున్నారు. విశ్వదీప్ సాగర్ తదితర విద్యార్థులు సహితం ఉత్తమ ప్రదర్శనలతో మెడల్స్ సర్టిఫికెట్లను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కనబరిచిన ప్రతిభ పట్ల వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కుంగ్ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ విద్యార్థుల పట్ల చూపిస్తున్న శ్రద్ధకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నిరాధార కథనాలు రాసినందుకు కేసు నమోదు

**శామీర్‌పేట, మార్చి 17, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంఅండ్‌హెచ్ఓ) డాక్టర్ సి.ఉమాగౌరి ఫిర్యాదు మేరకు కొందరు విలేకరులపై శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం కొందరు విలేకరులపై కేసు నమోదు అయిన ఈ విషయంను శామీర్‌పేట పోలీసులు తెలియజేశారు. మేడ్చల్ జిల్లా డిఎం అండ్‌హెచ్ఓ శామీర్‌పేట పోలీసులకు చేసిన ఫిర్యాదులో కొందరు (ఓ నలుగురు) విలేకరులు తమపై తప్పుడు వార్తలు రాసి తన పేరును బదనామ్ చేస్తున్నారని, అలాగే డబ్బులు డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. తన వ్యక్తిగత గౌరవం, వృత్తిపరమైన ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నంగా కథనాలు వారు రాశారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. నాపై వచ్చిన తపుడు కథనాలు వాట్సప్‌లలోనూ సోషల్ మీడియా వేధికల ద్వారా ఉద్దేశ పూర్వకంగా విస్తృత కొందరు ప్రచారం చేశారని, తనపై అసత్య ప్రచారాలు చేసిన వారిపై సమగ్ర విచారణ చేసి చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. తపుడు వార్తలు, పరువునష్టం, డబ్బుల డిమాండ్ ఆరోపణలపై కేసులు నమోదు చేసినట్లు, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి చేసిన ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.న

## ఆస్తి పన్ను బకాయిలపై రాయితీ

**హైదరాబాద్, మార్చి 18 ప్రభాతవార్త:** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) ప్రాంత ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ఒక మంచి ఊరటనిచ్చింది. పెండింగ్‌లో ఉన్న బకాయిల వల్ల పెరుగుతున్న వడ్డీ భారాన్ని తగ్గించేలా కీలక నిర్ణ యం తీసుకుంది. ఎవరైతే తమ ఆస్తి పన్ను బకా యిలకు ఈనెల 31వ తేదీ లోపు ఒకేసారి చెల్లిస్తారో, వారికి వడ్డీ మొత్తంలో రాయితీని ప్రకటించిం ది. ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీలో 90 శాతం రాయితీని ప్రకటిస్తున్నట్లు ఎంఎంసి కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. మార్చి 31 వరకు అవకాశం కల్పించిన వన్ టైమ్ స్కీమ్ (ఓటీఎస్) పథకం ద్వారా పన్ను చెల్లించి పెనాల్టీ నుంచి ఉపశమనం

## బిడ్డ ఆరోగ్యానికి టీకాలు తప్పనిసరి

**పెద్దేముల్, మార్చి 17, ప్రభాతవార్త:** పుట్టిన బిడ్డ భవిషత్తులో అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉండాలంటే బిడ్డ పుట్టినప్పటి నుంచి మంచి పోషణ, వ్యాధి నిరోదక టీకాలు కచ్చితంగా అందించాలని ఐసిడిఎస్ సిడిపిఓ కాంతారావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం మండలంలోని తింసాన్‌పల్లి, నాగులపల్లి, గోపాల్‌పూర్, పెద్దేముల్ గ్రామాలలోని అంగన్‌వాడి కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సిడిపిఓ కాంతారావు మాట్లాడుతూ అంగన్‌వాడిల ద్వారా గర్భిణి స్త్రీలకు, బాలింతలకు, 0-6 సంవత్సరాల పిల్లలకు పోషకాహారం అందించడం జరుగుతుందని, పౌష్టికాహర లోపాన్ని తగ్గించడమే లక్ష్యమని అన్నారు. పిల్లలకు అవసరమైన టీకాలు వేయడం, వ్యాదుల నివారణ కోసం ప్రభుత్వ ఆరోగ్య శాఖతో కలిసి పనిచేయడం జరుగుతుందని అన్నారు. అంగన్‌వాడి కేంద్రాల ద్వారా తల్లి, చిన్న పిల్లల అభివృద్ధి కోసం పలు సేవలు అందించబడతాయని, అర్హులైన ప్రతిఒక్కరు అట్టి సేవలను సద్వినీయోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునితా, ఆయా గ్రామాల టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిడిపిఓ కాంతారావు

## లింగరావుపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**తలకొండపల్లి, మార్చి17, ప్రభాతవార్త;** మండలంలోని లింగారావుపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం తలకొండపల్లి మండల పరిధిలోని లింగ రావు పల్లి గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన గ్రామ సమావేశం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన గ్రామ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లింగరావుపల్లి గ్రామానికి అవసరమగు సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులు పెండింగ్ పనులు మొత్తం పూర్తి చేస్తానని, గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత పాటించి గ్రామంలో పచ్చదనం నా ఉండేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలో పనిచేసే పరిశుద్ధ కార్మికులకు పూలమాల శాలువాతో సన్మానించి వారికి శానిటైజర్ మాస్క్ అండ్ వాష్ సూప్స్ తదితర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాకు శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ బూత్కూరు వెంకటరెడ్డి గ్రామ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, విద్యుత్ విజయ్ జి పి ఓ శంకరయ్య, మాజీ సర్పంచులు తిరుపతయ్య, శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్యాంసుందర్ రెడ్డి బొచ్చుపల్లి శేఖర్ రాజమండ్రి భాగ్యమ్మ రమ్య మల్లెముగ్గుల శ్రీజ బూతుపల్లి లక్ష్మీ మ్రదేవి తో పాటు గ్రామ సిబ్బంది ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి

## ప్రకృతి వ్యవసాయంతోనే అధిక లాభాలు

**షాద్‌నగర్ రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** రైతులు రసాయన ఎరువులను వీడీ ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక లాభాలను ఆర్జించవచ్చని మండల వ్యవ సాయ అధికారి నిషాంత్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలలోని బూర్గుల రైతువేదికలో కేంద్ర ప్రభుత్వ పథకమైనన నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్ కింద ఎంపికైన 125 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ నిషాంత్‌కుమార్ మాట్లాడుతూ... ప్రకృతి వ్యవసాయం వల్ల నేల ఆరోగ్యం మెరుగు పడటమే కాకుండా పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కిట్లలో జీవామృతం, ఘనజీవామృతం, బీజామృతం, తయారీకి అవసరమైన పదార్థాలతో పాటు వాటి వినియోగంపై పూర్తి స్థాయి సూచనలు ఉన్నాయని తెలిపారు. రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్దతులు, సాంకేతిక మెళకువలు, ప్రభుత్వ రాయితీలపై అవగాహన కల్పించారు. పెట్టుబడి లేని వ్యవసాయానికి అవసరమైన ద్రావణాల తయారీకి ఈ కిట్లు ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాంబాబు, తేజ్‌కుమార్, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



రైతులకు కిట్లను పంపిణీ చేస్తున్న అధికారి నిషాంత్‌కుమార్

## ఫార్మా, గణిత శాస్త్రాల సమ్మేళనం కీలకం

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 17, ప్రభాత వార్త:** ప్రస్తుత కాలంలో ఫార్మా, గణిత శాస్త్రాల సమ్మేళనం ఎంతో కీలకమని ఇలాంటి సదస్సులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతాయని డీన్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ డాక్టర్ వసుధ భక్షి అన్నారు. పోచారం డివిజన్ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో మంగళవారం బయోస్టాటిస్టిక్స్, ఫార్మాకో విజిలెన్స్‌పై అవగాహన సదస్సు జరిగింది.

ఈ కార్య క్రమానికి ముఖ్య వక్తగా డాక్టర్ అమీన్ సాహి బ్‌షేక్ మాట్లాడుతూ బయోస్టాటిస్టిక్స్ యూజింగ్ జామోవి ఫ్రమ్ డేటా టు డిసిషన్ అనే అంశంపై మాట్లాడుతూ బయోస్టాటిస్టికల్ పద్దతులను ఉపయోగించి ముడి డేటాను అర్థవంతమైన నిర్ణ యాలుగా ఎలా మార్చవచ్చో జామోవి సాఫ్‌వేర్ ద్వారా వివరించారు.


ఈ సదస్సులో డాక్టర్ అమిన్ సాహిబ్ షేక్ అందించిన విలువైన సూ చనలకు గుర్తింపుగా అధ్యాపక బృందం ఘనంగా శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఫ్రమ్ కేస్ టు కాన్సీక్వెన్స్ ది జర్నీ ఆఫ్ ఆన్ ఐసీఎస్ఆర్ అనే అంశంపై అంజో సన్నీ మాట్లాడుతూ ఫార్మాకో విజిలెన్స్ రంగం లో ఇండివిద్యువల్ కేస్ సేఫ్టీ రిపోర్ట్స్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ సభ్యులు బి. తిరుపతి, డాక్టర్ రాజీవ్, డాక్టర్ దివ్యలతో పాటు దాదాపు 130 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



బయోస్టాటిస్టిక్స్‌పై నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న అమీన్ సాహిబ్ షేక్

## రైల్వేకార్మికుల హక్కుల కోసం మజ్దూర్ యూనియన్ పోరాటం

**ఘట్‌కేసర్, మార్చి 17, ప్రభాతవార్త:** రైల్వే కార్మికుల హక్కుల కోసం మజ్దూర్ యూనియన్ పోరాటం చేస్తుందని డివిజినల్ కార్యదర్శి పి.రవీందన్ అన్నారు. దక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ఘట్‌కేసర్ బ్రాంచి ఆధ్వర్యంలో మంగళవారం బ్రాంచి మొదటి సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజినల్ సెక్రటరీ పి.రవీందర్, సిసిఎస్ ఎండి సిహెచ్ స్వామిలఉు హాజరై మాట్లాడారు. కామ్రేడ్ పి.రవీందర్ మాట్లాడుతూ రైల్వేలో మజ్దూర్ యూనియన్ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన ఉండి పోరాటం చేస్తుందన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు నైట్ పట్రోల్‌మెన్ ఇద్దరిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైళ్ల రద్దీకి అనుగుణంగా పోస్టులను భర్తీ చేయాలని కార్మికులకు అదనపు పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. రైల్వే ప్రైవేటీకరణ రద్దు చేయాలని, రైల్వేస్టేషన్ల ప్రైవేటీకరణను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బ్రాంచి చైర్మన్ టి.విజయ్ కుమార్, కార్యదర్శి బొల్లెపల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, సిహెచ్. అన్నపూర్ణ, జి.క్రిష్ణ, వైస్‌చైర్మన్ బి.హరికృష్ణ, ఎ.శ్రీనివాస్, డి.దిలీప్‌కుమార్, కె.భాస్కర్, పి.మల్లేశ, ఎం.సన్నికుమార్, బాలక్రిష్ణ, కిరణ్, కుమార్, శ్రీకాంత్, వేణు, రవి, సుజాత, జ్ఞానేశ్వరీ, మాధవి తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న డివిజనల్ సెక్రటరీ రవీందర్

## నగరాలకు ధీటుగా పట్టణాల అభివృద్ధి

**ఆమనగల్లు, మార్చి17, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ నేనావత్ పత్యనాయక్ అన్నారు. నగరాలకు ధీటుగా పట్టణాలను అభివృద్ధి పరిచాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు పాలకవర్గ సమాలోచనలతో ప్రణాళికలు రచిస్తున్నామని, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఆమనగల్లును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని ఆయన వెల్లడించారు. ఆమనగల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 15 వార్డుల అభివృద్ధి సమప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు మొదటి ప్రాధాన్యతనిస్తూ ప్రతి వీధిలో సీసీరోడ్లు, అండర్‌డ్రైనేజీలు, వీది లైట్లు అమరికలతోపాటు జిమ్‌లు, పార్కులు వంటి నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. దశల వారీగా పనులు చేపట్టి ప్రజల కోరిక నెరవేరుస్తామని చెప్పారు. ఇప్పటికే మంజూరైన టియూఎఫ్ఐడిసి నిధులు రూ. 25కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపి మల్లు రవిలు ఆమనగల్లు అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని వారి సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆమనగల్లు అభివృద్ధికి కోట్లాది నిధులు వెచ్చించినట్లు ఆయన వివరించారు. రాజకీయాలను ఎన్నికలకే పరిమితం చేయడం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని అందుకు ఆమనగల్లుకు మంజూరవుతున్న నిధులే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, పార్టీ సీనియర్ నాయకులు గుర్రం కేశవులు, శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్‌లు, వస్పుల శ్రీశైలం, కండె పాండు రంగయ్య , కాలే మల్లయ్య, కృష్ణ నాయక్, శివలింగం, ఒగ్గు మహేష్, రాగ్య నాయక్, మలేష్ నాయక్, కృష్ణ యాదవ్, ఎండి ఫరీద్, అలిమ్, వసుప్పుల శ్రీకాంత్, గుండ్రాతి కుమార్ గౌడ్, మహేష్, శ్రీనునాయక్, గుద్దేటి శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపాలిటీ ఛైర్మన్ నేనావత్ పత్యనాయక్

## వేగంగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**పెద్దేముల్, మార్చి 17, ప్రభాతవార్త:** గ్రామాలలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేయాలని జడ్‌పి సీఈఓ సుధీర్ అన్నారు. ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం పెద్దేముల్ మండలంలోని జనగాం, మారెపల్లి, గాజీపూర్, కందనెల్లితాండాలను ఆయన సందర్శించి, ఆయా గ్రామాలలో చేపడుతున్న విఓ బిల్డింగ్‌లను, పంచాయతీ భవనాలను, సీసీ రోడ్లు, కంపౌండ్ వాల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్‌పి సీఈఓ సుధీర్ మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న పనులను మరింత వేగవంతం చేసి త్వరిత గతిన పూర్తిచేయాలని అన్నారు. సీసీ రోడ్ల పనులను ఈ నెల 26 వరకు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధులలో, పనులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గాజీపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులను, సీసీ రొడ్డు పనులను ప్రారంభించుటకు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపెద్దలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ రతన్‌సింగ్, పంచాయతీరాజ్ డీఈ నాగభూషణం, ఏఈ వినోద్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు అరుణ, సునిత, హేమలత, పంచాయతీ కార్యదర్శులు నర్సింహరెడ్డి, నాయకులు పట్లోల్ల లాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గ్రామలో పర్యటిస్తున్న జడ్‌పి సిఈఓ సుధీర్

## డిమాండ్ల సాధనకు మూడంచెల పోరాటం

**మాడ్గుల, మార్చి 17, ప్రభాతవార్త :** సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్య వైఖరి అవలంబి స్తోందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యుటీఎఫ్) మండిపడింది. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీ), పట్టణ గురుకులాలు, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది, సిఆర్పీలు, ఎంఐఎస్, సీసీఓ, మెసెంజర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మళ్లీ పోరాటం చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించి నట్లు తెలిపింది. రాష్ట్రంలో అత్యంత శ్రమ దోపిడీకి గురవుతున్నవారు సమగ్ర శిక్ష, కేజీబీవీ, యూఆర్ఎస్ ఉద్యోగులేనని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్నప్పటికీ తగిన వేతనాలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. గతంలో టీఎస్‌యుటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనల ఫలితంగా కొంతమేర సమస్యలు పరిష్కారమైనా, బేసిక్ పే, ఉద్యోగ భద్రత వంటి కీలక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని పేర్కొన్నారు. సర్వీస్ కండిషన్లకు సంబంధించి అధికారులు ఇచ్చిన హామీలు అమలు కాలేదని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేసినప్పటికీ స్పందన లేదన్నారు. పీఆర్సీ సిఫారసు చేసిన సంవత్సరానికి 1000 వేతన పెంపు అమలు కాలేదని, గత ఏడాది 29 రోజుల సమ్మె కాలానికి జీతం చెల్లిస్తామని ఇచ్చిన హామీ కూడా నెరవేరలేదని విమర్శించారు. ఉపముఖ్యమంత్రిపై నమ్మకంతో సమ్మె విరమించిన ఉద్యోగులపై అధికారులు కక్ష సాధింపుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. హామీలు అమలు కాకపోవడంతో పాటు అధికారుల వేధింపులతో ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హామీలను అమలు చేసి, శ్రమకు తగిన వేతనాలు చెల్లించాలని టీఎస్‌యుటీఎఫ్ డిమాండ్ చేసింది.

సమస్యల పరిష్కారం కోసం మూడు దశల పోరాటానికి పిలుపునిచ్చారు. మార్చి 9న పాఠశాలలు, ఎంఆర్‌సీ కేంద్రాల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, మార్చి 16న జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించగా, మార్చి 20న చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్ట నున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో టీఎస్‌యుటీఎఫ్ మండల అధ్యక్షుడు దేవయ్య, ప్రధాన కార్యదర్శి కె. గణేష్, సిఆర్పి మండల అధ్యక్షుడు యాదగిరి, మధు, లక్ష్మణ్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

## హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా తీర్చిదిద్దాలి

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** దోమల నిర్మూలన కార్యక్రమాలు మరింత వేగవంతం చేయాలని జిహెచ్‌ఎం సి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య కార్యక్రమాలను ప్రభావంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా తీర్చిదిద్దడం లక్ష్యంగా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల"ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" లో భాగంగా జూబ్లీ హిల్స్ సర్కిల్‌లో ఆయన అదనపు కమిషనర్ రవి కిరణ్, జోనల్ కమిషనర్ ప్రియాంక అలతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా ఫిల్మ్ నగర్ వద్ద సానిటేషన్ బృందాలతో కలిసి డోర్ టు డోర్ చెత్త సేకరణను పరిశీలించారు. లోటస్ పాండ్ వద్ద వెక్టర్ కంట్రోల్ చర్యలను సమీక్షించారు. రోడ్‌నెం 25లో కొనసాగుతున్న ఇంజినీరింగ్ పనులను తనిఖీ చేశారు. జేవీఆర్ పార్క్‌లో వెక్టర్ కంట్రోల్ కార్యక్రమాలను పరిశీలించగా, దేవరకొండ బస్తీలో జివిపి పాయింట్ నిర్మూలన పనులను తనిఖీ చేశారు.



పశు రైతులకు సూచనలు ఇస్తున్న జిల్లా అధికారి శ్రీనివాసరావు, రేఖ,

## పశువులకు మినరల్ మిక్చర్‌నే వాడండి

**యాచారం, మార్చి 17, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో రైతులు బీరు దాన వినియోగించరాదని పశువులకు హానికరమని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస రావు తెలిపారు. మంగళవారం యాచారం మండల పరిధిలో ని నల్లవెల్లి గ్రామంలో గాలికుంట వ్యాధి టీకా నివారణ కార్యక్రమం మండల పశు వైద్యాధికారి రేఖ ఆధ్వర్యంలో చేపట్టారు. యాచారం మండలంలో పర్యటించిన జిల్లా అధికారి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. తక్కువ ధరకు లభించే బీరు దాన పశువులకు రోగ నిరోధక శక్తిని తగ్గిస్తాయని, పశువులకు హానికరమని గుర్తు చేశారు. పశువుల దాణ లాగా బీరు ద్రవం, దాణ వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీరు దాణతో పశువులలో జీవ ప్రక్రియ సరిగా పనిచేయకపోవడం వలన పశువులు అస్వస్థకు గురై రోగాల బారిన పడి, సుడి నిల్వక పోవడం లాంటి దుష్పరిణామాలు ఉంటాయని గుర్తు చేశారు. అనంతరం రేఖా మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి టీకా క్యాంపులో 38 ఆవులకు 63 గేదెలకు సుమారు 7 మంది రైతులు వినియోగించుకున్నట్లు తెలిపారు. పశు సంవర్ధక శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించి మెరుగైన పాడి పరిశ్రమతో రైతులు అభివృద్ధి చెందాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, జాంగిర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉప సర్పంచ్ పార్థీవ దేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి

## ఉప సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

**కేశంపేట, మార్చి 17, ప్రభాతవార్త :** కేశంపేట మండలంలోని సంతపూర్ మాజీ సర్పంచ్, ప్రస్తుత ఉప సర్పంచ్ బీజారపు అంజయ్య మృతి బాధాకరం అని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ ఛైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం అనంతపూర్ జిల్లా పెనుగొండ లో జరిగిన కారు లారీ ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అంజయ్య భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజల మనిషిగా పేరు పొంది రెండుసార్లు సర్పంచ్ గా, ప్రస్తుతం ఉప సర్పంచ్‌గా సేవలు అందిస్తున్న అంజయ్య మృతి బాధాకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు,కార్యకర్తలు, ఇతర పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా దరఖాస్తులు ఆహ్వానం

**యాచారం, మార్చి 17, ప్రభాతవార్త :** యాచారం మండలంలో కొత్తగా పట్టాదారు పాస్ బుక్‌లు స్వీకరించిన రైతులందరూ రైతు భరోసాకి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ మంగళవారం ఒ ప్రకటలో తెలిపారు. ఇంత కు ముందు పాస్ బుక్ వచ్చినా దరఖాస్తు చేసుకోని రైతులు, బ్యాంకు ఖాతా మార్చా ల్సిన రైతులు, సమీప వ్యవసాయ విస్తరణ అధి కారి దగ్గర దరఖాస్తు చేసుకో వాలని సూచించారు. భూమి పాసుబుక్, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, రైతుభరోసా దరఖాస్తు చేసుకునే వారు 25.మార్చి 2026 లోపు చేసుకోవాలని కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

**కుల్కచర్ల, మార్చి 17, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మానం త్వరగా పూర్తి చేయాలని ఎంపిడిఓ రామకృష్ణ నాయక్, సర్పంచ్ మగుడు శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని బండివెల్కిచర్ల గ్రామంలో నిర్మణాలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తిసుకున్న ఇందరమ్మ ఇండ్లు పేదలకు వరమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, జాంగిర్ పాల్గొన్నారు.

## 600 కేజీల కుళ్లిన చికెన్ స్వాధీనం

**సికింద్రాబాద్, మార్చి 17 ప్రభాతవార్త:** వారాసిగూడ పోలీ సుస్టేషన్ పరిధిలోని బాపూజినగర్ ఫ్రెష్ చికెన్ మార్ట్‌పై అధికారులు దాడు లు జరిపి కులిపోయిన 610 కేజీల చికెన్‌ను స్వా ధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసు కున్నారు. పోలీసుల వివ రాల ప్రకారం.. బాపూజీ నగర్‌లోని ఫ్రెష్ చికెన్ మార్ట్ యజమాని షేక్ షకీ ల్, అపరిశుభ్రమైన వాతా వరణంలో నిల్వ ఉంచిన ఫ్రోజన్ చికెన్‌ను స్థానిక, చిన్న వ్యాపా రులకు విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. మంగళవారం సబ్ ఇన్‌స్పెక్టర్ కె. రామచంద్ర రెడ్డి తన సిబ్బందితో దాడులు జరిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల స్వామి, తదితరులు

## ఉగాది రోజున చందనవెల్లిలో కవి సమ్మేళనం

**నాటక రచయిత, రంగస్థల నటుడు, శతాధిక గ్రంథకర్త, ప్రముఖ కవి కీర్తిశేషులు గడిగే భీమకవి**

**సభా ప్రాంగణ పేరుపై సమ్మేళన కార్యక్రమం సభానిర్వాహకుడు, చందన వెల్లి గ్రామ సర్పంచ్ చేవెళ్ల నవనీత స్వామి**

**షాబాద్, మార్చి 17, ప్రభాతవార్త :** నూతన కవులు, కళాకారులను ప్రోత్సహించేందుకు ఈనెల 19 గురువారం ఉగాది రోజున మాతృభాష పరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ కవి, శతాధిక గ్రంథకర్త, రంగస్థల నటుడు గడిగే భీమకవి సభ ప్రాంగణ పేరుపై కవి సమ్మేళనాన్ని చందన వెల్లి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు సభానిర్వాహకుడు, గ్రామ సర్పంచ్ చేవెళ్ల నవనీత స్వామి తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. నూతన కవులు, కళాకారులను, మాతృభాష తెలుగును ప్రోత్సహించేందుకు ఈ కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉగాది రోజున మధ్యాహ్నం 2:30 నుండి ఈ సమ్మేళనం కొనసాగుతుందని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఉన్న ఎంతోమంది కవులను వెలికి తీసుకువచ్చి, వారి రచనలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమ్మేళన కార్యక్రమంలో ప్రతి కవి, కళాకారులు, తమ ప్రతిభను ప్రదర్శించుకోవచ్చని తెలిపారు. ఈ సమ్మేళనంలో కవులు, కళాకారులు, నటులు, భీమకవి అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ప్రకృతి వ్యవసాయ సాగుపై రైతులు దృష్టి పెట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల స్వామి, తదితరులు

**షాబాద్, మార్చి 17, ప్రభాతవార్త :** ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించే ప్రకృతి, సేంద్రియ వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని షాబాద్ మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర అన్నారు. షాబాద్ మండల పరిధిలోని నాగర్ కుంట గ్రామ ప్రకృతి వ్యవసాయ సాగుకు ఎంపిక కావడంతో మాచనపల్లి రైతు వేదికలో నాగర్కుంట గ్రామ రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకం నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామ సర్పంచ్ పాలమాకుల మల్లయ్య ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం ఎంపికైన రైతులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో రైతులు ప్రకృతి వ్యవసాయం చేసి ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను పండించి అధిక లాభాలను పొందవచ్చు అన్నారు. నాగరకుంట గ్రామంలో 125 మంది రైతులు ప్రకృతి వ్యవసాయానికి ఎంపిక అయ్యారని, వారికి సంబంధించిన ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన కిట్లను అందజేశామన్నారు. ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన మడిచవద్దాలు, సహజంగా లభించే ఘనామృతం, జీవామృతం లాటివి పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామానికి చెందిన 125 మంది రైతుల దగ్గర మట్టి నమూనాలు సేకరించి వారికి భూపరీక్ష పత్రాలను అందజేశామన్నారు. భూపరీక్ష ఫలితాలను బట్టే సమతుల్యతలను పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. విరివిగా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రకృతిలో సహజంగా లభించే సహజ వనరులను ఉపయోగించి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి గాయత్రీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## షాబాద్ మండలం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా పార్వతి భాస్కర్

**షాబాద్, మార్చి 17, ప్రభాతవార్త :** షాబాద్ మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నియామక పత్రాన్ని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ చేతుల మీదగా తీసుకున్నట్లు మంగళ వారం ప్రకటనలో తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ .. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి ఆశీస్సులతో ఈ అవకాశం వచ్చిందన్నారు. యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా నాకు బాధ్యతలు కల్పించిన కాంగ్రెస్పార్టీకి చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీమ్ భరత్ అన్నకు కృతజ్ఞతలు తెలిపారు. మండలం లో ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ సేవలు అందరికీ అందే విధంగా చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చెన్నయ్య, సురేందర్ ,యాదయ్య తదితరులు ఉన్నారు.



.సమావేశంలో మాట్లాడుతున్న పిడి

## తీసుకున్న రుణాలు సకాలంలో తిరిగి చెల్లించాలి:పిడి

**దోమ,మార్చి 17, ప్రభాతవార్త:** మహిళలు తీసుకున్న రుణాలు సకాలంలో తిరిగి చెల్లించాలని వికారాబాద్జిల్లా డిఆర్డిఓ పిడి శ్రీనివాస్ తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగామంగళవారం నాడు దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామములో మహిళా సంఘం సభ్యు లతోసమావేశం నిర్వహిం చారు.ఈ సందర్బముగ ఆయన మాట్లాడుతూ మహిళా సంఘం సభ్యులు అప్పులు తీసుకున్న వారు జీవనోపాదులు పొం ది ఆర్థికంగా ఎదగాలని అన్నారు.అప్పులు తీసుకున్న వారు తిరిగిచెల్లిస్తే ఇతర మహిళలకు కూడ రుణాలు తీసుకునే అవకాశం వస్తుందని అన్నారు.అప్పులు సకాంలో చెల్లిస్తే తక్కువ వడ్డీ పడుతుందని అధిక వడ్డీభారం తగ్గుతుందని ఈ విషయాన్ని మహిళలు గ్రహించాలని కోరారు.

మోత్కూర్ గ్రామములో గ్రామ మహిళా సంఘం భవనం లేక మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,గ్రామ మహిళలు డిఆర్డిఓకు తెలుపగా గ్రామ సర్పంచ్ ఆనంద్కు ఎస్ఎచ్జి పెడరేషన్ భవనం నిర్మాణం చేపట్టాలని తెలియజేశారు.గ్రామములో మహిళా సంఘంలో లేని మహిళలకు కొత్త సంఘం ఏర్పాటు చేయాలనితెలిపారు.ఈ కార్యక్రమములో పంచాయతీరాజ్ డిఇ ఉమేశ్కుమార్,ఎపిఎం శోభ,సిసిలు,విఓఎలు,మహిళలు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**-కోలుకుంద సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ**

**మోమిన్ పేట్. మార్చి 17. ప్రభాత వార్త:** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని కోలుకుంద సర్పంచ్, రాష్ట్ర సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి, కరణం కీర్తి రామకృష్ణ అన్నారు. సోమవారం రాత్రి మోమిన్పేట్ మండలం కోలుకుంద గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.అదే విధంగా మహిళలకు చీరలు, యువతులకు డ్రెస్సులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ భరత్ భూషణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ భరత్ భూషణ్ ను సర్పంచ్ సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ మాట్లాడుతూ, గ్రామం లో ప్రజలు పండుగలను కలిసి మెలసి జరుపుకోవాలని తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు.



# ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో మెగా వైద్య శిబిరం

**మోమిన్పేట్, మార్చి 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం మోమిన్పేట్ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో ఉచిత మెఘావైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని వైద్య అధికారి డాక్టర్ సుజల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ఈ వైద్య శిబిరంలో 553 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ శిబిరంలో వైద్య నిపుణులు స్త్రీల వైద్య నిపుణులు, పిల్లల వైద్యులు, నేత్ర వైద్యులు, దంత వైద్యులు, ఎముకల వైద్య నిపుణులు పాల్గొన్నారని డాక్టర్ సుజల తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ సుష్మారెడ్డి, సుపర్వైజర్లు ఎంఎల్హెచ్పీఎస్, ఏఎన్ఎంలు సులోచన, అన్నపూర్ణ, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో పాల్గొన్న వైద్యులు

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**దుద్యాల్, మార్చి 17, ప్రభాతవార్త:** దుద్యాల్ మండల పరిధిలోని అల్లిఖాన్ పల్లి, ఈర్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులే తమ తోటి స్నేహితులకు పాఠాలను బోధించి ఆకట్టుకున్నారు. అల్లిఖాన్ పల్లి లో కలెక్టర్ గా అభిరామ్, డీఈవోగా విష్ణువర్ధన్, ఎంఈవో గా నవనీత, హెచ్ఎం గా సమీక్ష బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈవో శంకర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి వారి సర్వతోముఖాభివృద్ధిలో భాగంగా స్వయం పరిపాలన దినోత్సవం జరపడం వల్ల విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రాథమికోన్నత స్థాయికి సరిపడా బోధన సిబ్బందిని ఏర్పరిచే విధంగా తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. అల్లిఖాన్ పల్లి పాఠశాల బోధన సిబ్బంది విద్యార్థుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారని ప్రశంసించారు.



విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్న ఎంఈఓ

తన వంతుగా రాబోయే విద్యా సంవత్సరానికి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్ ఈర్లపల్లిలో ఎంఈవో ను సన్మానించారు. కార్యక్రమంలో ఈర్లపల్లి పాఠశాల చైర్మన్ సరిత, హెచ్ఎం కేశవులు, ఉపాధ్యాయులు యశ్వంత్, ప్రేమలత అల్లిఖాన్ పల్లి పాఠశాల హెచ్ఎం అశోక్, ఉపాధ్యాయులు రాములు, రామకృష్ణ, గౌతమిరాణి, జై, ఆస్మా బేగం, సిఆర్పి రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు టీవీ ప్రింటర్ అందజేస్తున్న దృశ్యం

## పాఠశాలకు ఎల్ఈడి టీవీ, ప్రింటర్ అందజేత..

**షాద్ నగర్, మార్చి 17, ప్రభాతవార్త :** చదువుల బడికి సాయం చేసేందుకు హెల్పింగ్ హాండ్స్ ముందుకు వచ్చింది.. పాఠశాలకు అవసరమైన సామాగ్రి అందజేయడం ద్వారా విద్యార్థులకు చేయూతనిచ్చింది.. ఫరూక్ నగర్ మండలం చించోడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం షాద్ నగర్ పట్టణానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ సంస్థ ద్వారా నిర్వాహకుడు, సీనియర్ పాత్రికేయుడు బొబ్బిలి ప్రవీణ్ విద్యార్థులకు కోసం ఒక ఎల్ఈడి టీవీ, ప్రింటర్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఉన్నత పాఠశాల హెచ్ఎం రసూల్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అరుణ, శేఖర్, గిరి, చిన్న తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లైబ్రరీ పుస్తకాల పంపిణీ



గ్రంథాలయానికి పుస్తకాలను అందజేస్తున్న దృశ్యం

**షాద్ నగర్, మార్చి 17, ప్రభాతవార్త :** సి. ఎస్. ఆర్.ఎమ్. సి. ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతుల ఆధ్వర్యంలో వారి ప్రతినిధి టీ. శ్రీను షాద్నగర్ లోని జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాల, జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ ఫరూక్నగర్, ఫాతిమా హై స్కూల్ ఫాతిమాపూర్, జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ కుంట బడి, మోంటెస్సరీ హై స్కూల్, బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ షాద్ నగర్, ప్రైమరీ స్కూల్, లింగారెడ్డి గూడా మరియు హోలీ స్పిరిట్ హై స్కూల్ షాబాద్ లో చదువుతున్న బాల బాలికలకు ఒక్కొక్క స్కూల్ కి 5000 చొప్పున విలువైనటువంటి లైబ్రరీ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద పిల్లలకు సహాయ సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ లైబ్రరీ పుస్తకాల పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.



రైతులకు కిట్లను పంపిణీ చేస్తున్న ఏఈఓ

## రైతులకు కిట్స్ పంపిణీ...

**దుద్యాల్, మార్చి 17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోలేపల్లి రైతు వేదికలో జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంలో భాగంగా రైతులకు ఫార్మర్ కిట్స్ పంపిణీ చేశారు.. క్లస్టర్ లోని ఈర్లపల్లి గ్రామ రైతులు 125 మందికి ఫార్మర్ కిట్స్ అందజేయనున్నట్లు ఏఈవో మాణికేశ్వరి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్ తెలిపారు. వ్యవసాయంలో రసాయనాల వినియోగం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని రవి నాయక్ తెలిపారు. ఫార్మర్ కిట్ లో క్లాత్ బ్యాగ్, ఫీల్డ్ గైడ్, గుర్తింపు కార్డు, క్యాలెండర్, టోపీ, పెన్ను, చిన్న ప్యాకెట్ డైరీ, ఇతర అవసరమైన వస్తువులు ఉంటాయన్నారు. ఏఈవో మాణికేశ్వరి మాట్లాడుతూ, కిట్లు పొందిన రైతులకు ప్రకృతి వ్యవసాయం పట్ల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతులు పెంటప్ప, రవి, ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసాపై ధరఖాస్తులు తీసుకుంటున్న ఏఈఓ

## "రైతు భరోసా"కు దరఖాస్తు చేసుకోవాలి

**-వ్యవసాయ విస్తరణ అధికారి భావన...**

**దుద్యాల్, మార్చి 17, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం యాసంగి 202526 కింద కొత్త దరఖాస్తులు మరియు బ్యాంకు వివరాలు అప్డేట్ కోసం అవకాశం కల్పించిందని ఏఈవో భావన తెలిపారు. ఫిబ్రవరి 28, 2026 వరకు కొత్త పట్టా పాస్ పుస్తకాలు పొంది రైతు భరోసా కు దరఖాస్తు చేసుకొని రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇదివరకే రైతు భరోసా పొందుతున్న రైతులు బ్యాంక్ అకౌంట్, మొబైల్ నెంబర్ మార్చుకోవాలి అనుకున్న రైతు భరోసా అప్లికేషన్ ఫారం తో పాటు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ లను జత చేసి మొబైల్ నెంబర్ నమోదు చేసి ఇవ్వాలన్నారు. మండల పరిధిలోని దుద్యాల్, కుదురుమళ్ళ, పోలేపల్లి, హస్నాబాద్ రైతు వేదికల్లో ఏఈవోలు అందుబాటులో ఉంటారన్నారు. ఈనెల 25 చివరి తేదీ అని తెలిపారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా కిట్లు పంపిణీ...



రంజాన్ కిట్లను పంపిణీ చేస్తున్న నర్సింహారెడ్డి

**దుద్యాల్, మార్చి 17, ప్రభాతవార్త:** మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం హకీంపేట్లో 30 మంది లబ్ధిదారులకు రంజాన్ తోఫాలను పంపిణీ చేసి, ఈద్ ముబారక్ తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ప్రజా ప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు రంజాన్ కానుకలను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ పలువురు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 16వ విశ్వశాంతియాగము



ఎదులాబాద్లో విశ్వశాంతియాగం నిర్వహిస్తున్న దృశ్యం

**ఘట్కేసర్, మార్చి 17, ప్రభాతవార్త:** ఘట్కేసర్ సర్కిల్ ఎదులాబాద్లోని శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి దేవాలయంలో మంగళవారం 16వ విశ్వశాంతియాగం ఘనంగా నిర్వహించారు. ఆలయ యజ్ఞ నిర్వహణకర్త కంట్లం గౌరీశంకర్ ఆధ్వర్యంలో ప్రతినెల మాసశివరాత్రి రోజున లోకకళ్యాణార్థం విశ్వశాంతియాగం నిర్వహిస్తున్నారు. మల్లిఖార్జునస్వామికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ ఆవరణలోని విష్ణువినాయక కళ్యాణ మండపంలో చేసి విశ్వశాంతి యజ్ఞం నిర్వహించారు. ముగ్గురు దంపతులు కంట్లం గౌరీశంకర్, కంట్లం నరేశ్, కంట్లం ప్రదీప్ యజ్ఞంలో పాల్గొన్నారు. అర్చకులు శ్యామ్కుమార్ మంత్రోచ్చారణాల మధ్య విశ్వశాంతిహోమం జరిపారు. ప్రపంచంలో శాంతి నెలకొనాలని, ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం నిలిపివేసేందుకు ఆపరమేశ్వరుడు కరుణ చూపాలని యజ్ఞంలో వేడుకున్నారు.



మాట్లాడుతున్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య

# హిందువుల జోలికొస్తే ఖబడ్దార్


**ఉద్దేశ్యపూర్వకంగా హిందువులపై దాడులు చేస్తే ఊరుకునేది లేదు**

**బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య**

**షాద్ నగర్, మార్చి 17, ప్రభాతవార్త :** షాద్ నగర్ పట్టణంలోనీ ఏబీ కాంప్లెక్స్ లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశాన్ని ఉద్దేశించి బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా షాద్ నగర్ పట్టణంలో ఉద్దేశ పూర్వకంగానే హిందువులపై దాడి చేయడం మంచిది కాదని అన్నారు. హిందువుల జోలికి వస్తే ఊరుకునేది లేదు అని అన్నారు. హిందువులపై దాడులు చేయాలని చూస్తే ప్రతి దాడులు తప్పవని తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.అదే విదంగా ఎసిపి లక్ష్మి నారాయణను కలిసి హిందువులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కక్కునూరి వెంకటేష్ గుప్త, టంగుటూరు విజయ్ కుమార్,ఇస్నాతి శ్రీనివాస్, చెట్ల వెంకటేష్, శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, కాసోజు శివ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్ల పంపిణీ

**కొడంగల్,మార్చి 17,ప్రభాతవార్త:** ముస్లీం సోదరులు నెల రోజుల పాటు ఉపావాస దీక్షలతో జరుపుకునే రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం మంజూరీ చేసిన రంజాన్ తోఫా కిట్లను కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము అందజేశారు.మంగళవారం పట్టణంలోని 12వ వార్డు గాంధీనగర్లో మైనార్టీ సోదరులకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తున్నదని,అందులో భాగంగా పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం రంజాన్ తోఫా కిట్లను అందిస్తున్నదని తెలిపారు.మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న రంజాన్ పండుగను మైనార్టీ సోదరులు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



రంజాన్ తోఫా కిట్లను అందిస్తున్న దాము

**చిన్న నందిగామలో రంజాన్ తోఫా కిట్ల పంపిణీ**

మండల పరిధిలోని చిన్ననందిగామ గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ దత్తాత్రేయరావు మైనార్టీ సోదరులకు రంజాన్ తోఫా ఇట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.



చిన్ననందిగామలో దుస్తులను పంపిణీ చేస్తున్న సర్పంచ్

## కాంగ్రెస్ 'ఆరు గ్యారెంటీలను' అమలు చేయాలి

**-తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు**

**దౌల్తాబాద్,మార్చి 17,ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దౌల్తాబాద్ మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు.అనంతరం కార్యాలయంలో తహసీల్దార్ అందుబాటులో లేనందున స్థానిక ఆర్.ఐ సునీల్కు వినతి పత్రం అందజేశారు.ఈ సంధర్భంగా మండల బీజేపీ నాయకులు మాట్లాడుతూ. .ఎన్నికల హామీలైన ఆరు గ్యారెంటీలు నేటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని,రైతు రుణమాఫీ ప్రక్రియ అసంపూర్తిగా ఉంది కావున దీనిని వెంటనే పూర్తి చేయాలని,పెండింగ్లో ఉన్న రైతుబంధు నిధులను తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని అన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించకుంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం అని ఈ సంధర్భంగా బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అశోక్,జిల్లా ఉపాధ్యక్షులు కూంద్రు నర్సింలు,మండల మాజీ అధ్యక్షులు సతీష్ ముదిరాజ్,అంజన్ కుమార్,వార్డు మెంబర్ రాములు,బుగ్గప్ప,నరసింహరెడ్డి,జంబులప్ప, కార్తీక్,సత్యప్ప ,సురేష్,ప్రతాపరెడ్డి,ప్రభాకర్ గౌడ్,బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

## బిజెపి ఉపాధ్యక్షులు గుప్తాకు సత్కారం

**షాద్నగర్, మార్చి 17, ప్రభాతవార్త :** షాద్ నగర్ పట్టణంలోని స్థానిక ఏబీ కాంప్లెక్స్ లో రంగారెడ్డి జిల్లా కమిటీలో పదవులను పొందిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా కక్కునూరి వెంకటేష్ గుప్త, బిజెపి జిల్లా కార్యదర్శిగా ఇస్నాతి శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జిగా నవీన్ ని బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, టంగుటూరు విజయ్ కుమార్ ఘనంగా సన్మానించడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, టంగుటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పదవులు పొంది పార్టీ అభివృద్ధి కి కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కందూరి మనోహర్ రెడ్డి, మోహన్ సింగ్,చెట్ల వెంకటేష్, చేగు సుధాకర్ అప్ప,శ్యామ్ సుందర్ రెడ్డి , మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, అరవింద్ చారి, పిట్టల సురేష్,క్యామ మహేష్,మిద్దె గణేష్, శ్రీనివాస్ చారి,బోయ కుర్మయ్య, కాసోజు శివ, సందీప్, నర్సిములు, విట్యాలా నర్సిములు, పాలాది శ్రీనివాస్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



వెంకటేష్ గుప్తాను సన్మానిస్తున్న దృశ్యం

## ప్రజా ప్రభుత్వంలో పేదల సొంతింటి కల సాకారం

**కొత్తూర్, మార్చి 17, ప్రభాతవార్త:** ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ, మున్సిపాలిటీ అధ్యక్షులు జండగూడెం సుదర్శన్ గౌడ్ కొత్తూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి తెలిపారు. కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామపంచాయతీలో సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును కాంగ్రెస్ నాయకులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సొంతింటి కల నిజమవుతోందని అన్నారు. నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించేందుకు ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నదని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని, ముఖ్యంగా పేదల గృహ సమస్యను పరిష్కరించేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ రవలీల, సర్పంచ్ దయానంద్ గుప్తా, మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు వద్దే శేఖర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల శ్రీను, మాజీ ఉపసర్పంచ్ దయ్యాల మల్లేష్, వార్డ్ సభ్యులు



ఇందిరిమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నేతలు